## నాగోల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఏ. సంపత్



**దశ, పెద్ద అంబర్పేట్ :** నాగోల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌గా ఏ. సంపత్ సోమవారం పెద్ద అంబర్‌పేట్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏ. సంపత్ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో చేరేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ అధికారులతో సమన్వయం చేసుకుని పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొని నూతన డిప్యూటీ కమిషనర్‌కు అభినందనలు తెలిపారు.

## వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

❖ *ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి*



**దశ, సూర్యాపేట ప్రతినిధి :** మన్నిక గల సేవలను అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట పట్టణంలోని కొత్త మార్కెట్ రోడ్డులో రాయల్ కార్ వాష్ షోరూంను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందినప్పుడే సంస్థలు అభివృద్ధి బాటలో నడుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

❖ *కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య*

**దశ, చేవెళ్ల :** ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల పట్టణానికి, మండలానికి చెందిన 38 లబ్ధిదారులకు మంజూరైన రూ.38,04,408 విలువైన కళ్యాణలక్ష్మి చెక్కులను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తుందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం కళ్యాణలక్ష్మి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి



❖ *రాష్ట్రమంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి*

**దశ సూర్యాపేట ప్రతినిధి :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి త్వరగా ముగించాలని రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం నాగారం మండలం ఫణిగిరి ఐకెపి సెంటర్ ను తనిఖీ చేశారు ఈ సెంటర్లో మొత్తం 1571 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చినదని, ఇందులో ఇప్పటివరకు 1488 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగినదని మిగిలిన ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో పూర్తి చేస్తామని మండల ఏపీఎం వెంకట రెడ్డి మంత్రికి వివరించారు. తదుపరి మంత్రి మాట్లాడుతూ నాగారం మండలంలోని మహిళలకు మహిళా శక్తి పథకం కింద పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్ లు, ఆర్టీసీకి అద్దె ప్రాతిపదికన బస్సులు మంజూరు చేయడం జరుగుతుందని మండలంలోని గ్రామపంచాయతీలో మహిళా శక్తి భవనాలు కట్టించడం జరుగుతుందని మహిళలను కోటీశ్వరులుగా చేయటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, డి ఆర్ డి ఏ పి డి సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, మండల ఏపిఎం వెంకటరెడ్డి ఐకేపీ మహిళా సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ ప్రారంభం

**దశ, అబ్దుల్లాపూర్మెట్:** మండలంలో 202627 విద్యా సంవత్సరానికి ముందుగానే విద్యార్థులకు అవసరమైన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు మరియు యూనిఫాం అందజేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో, మండల విద్యాధికారి జగదీశ్వర్ గారు కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి అవసరమైన పాఠ్య సామగ్రి అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం నుండి మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలు మరియు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మహేష్, శ్రీలత, గీతరాణి, పాండు మరియు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నంలో జెండా ఆవిష్కరణ



**దశ, ఇబ్రహీంపట్నం:** జూన్ 2న జరుపుకునే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం నియోజకవర్గకేంద్రంలో వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 09:30 గంటలకు జాతీయ పతాకం మరియు పార్టీ జెండాలను రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మరియు బంటి యూత్ ఫోర్స్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే ఈ వేడుకలు స్థానికంగా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

# బిసి నేతపై వేసిన ఫ్లెక్సీలు ఓ దుర్మార్గపు చర్య

❖ *ఈటల రాజేందర్ ప్రజా నాయకుడు.*
❖ *ఆయనను ప్రజల నుండి విడదీసే దమ్ము ఎవరికి లేదు.*
❖ *బీసీ సంఘ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్.*



**దశ సూర్యాపేట ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ నాయకుడు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు,బీజేపీ రాష్ట్ర ప్రముఖ నాయకులు. ఈటెల రాజేందర్ పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దుర్మార్గపు చర్య అని బీసీ సంఘ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ అన్నారు. రాజకీయంలో అవగాహన లేని వ్యక్తులు రాత్రికి రాత్రే దొంగ చాటుగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలను తప్పుద్రోవ పట్టించాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

ఈ తప్పుడు చర్యను ఖండిస్తున్నట్లు చెప్పారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం పాటు శాసన సభ్యులుగా, తెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన ఆయన ప్రజల మద్దతుతో రాష్ట్రంలో తిరుగులేని నాయకుడిగా ఎదిగాడని వివరించారు. రాజేందర్ ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులే ఈ దుర్మార్గపు చర్యకు పాల్పడి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు.అట్టి వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. త్వరలో జరగనున్న కేంద్ర ప్రభుత్వ మంత్రి వర్గ విస్తరణలో ఈటలకు స్థానం లభించబోతుందని, కావాలనే సొంత పార్టీ నేతలే ఈ చర్యను ప్రోత్సహించి ఉంటారనే అనుమానం వ్యక్తం చేశారు.

ఆయన జీవితం తెలంగాణ సమాజంలో ఓ తెరిచిన పుస్తకం అని, ఆయనపై ఎన్ని ఆరోపణలు వచ్చిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇకనైనా వక్రబుద్ధి బుద్ధి కలిగిన ఓ నాయకులరా మున్ముందు బీసీ బిడ్డలపై నిందారోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర జేఏసీ చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు ముద్ద బిక్షపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్ర విజయ్, జిల్లా నాయకులు పేరాల సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

❖ *టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య*

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలన్న అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆలోచన మంచి పరిణామని, అదే క్రమంలో ఈ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలు కూడా సేకరించి ఫ్యూచర్ సిటీలో ఇండ్ల జాగాలు ఇవ్వాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం అబ్దులాపూర్ మెట్ మండల కేంద్రంలోని వి. వి బ్యాంకెట్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవ పున్నయ్య, జిల్లా అధ్యక్షులు శేరిబాయి గణేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు, కోశాధికారి శ్రీనివాస్ చారి, నేషనల్ కమిటీ సభ్యులు దేవేందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు గణేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బసవ పున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల అక్రిడిటేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ఫిల్డ్ జర్నలిస్టుల విషయంలో ఎలాంటి కొర్రిలు పెట్టకుండా కార్డులు ఇచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్త్ కార్డుల విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. వెంకటేశ్, మణికుమార్ , రఘునంధన్ గౌడ్, సుధర్శన్ గౌడ్, శ్రీనివాస్ , నర్సింహ్మ, రాజశేఖర్ , రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యాదగిరి, జిల్లా ప్రచార కార్యదర్శి నర్సింహ్మరెడ్డి, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ పులిపలుపుల శివ కుమార్ గౌడ్ , జిల్లా కమిటీ సభ్యులు శ్రీశైలం, అంజి, నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు యాదగిరి, రఘవేందర్ గౌడ్, రాజు, జైచందర్ , శంకర్, బుచ్చయ్య, జర్నలిస్టులు మల్లేష్, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ ని కలిసిన ఇంజనీరింగ్ విద్యార్థి భార్గవరామ్



**దశ, ఇబ్రహీంపట్నం:** తారక రాముడితో కలవాలన్న తన చిరకాల వాంఛ నెరవేరిందని ఇంజనీరింగ్ విద్యార్థి భార్గవరామ్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశాడు.తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రిగా రాష్ట్రాన్ని ఐటిలో మేటిగా నిలబెట్టిన కేటీఆర్ గారికి తాను బిగ్ ఫ్యాన్ అని , ఎలాగైనా తనను కలవాలని చాలా కాలంగా ఎదురుచూస్తున్నానని భార్గవ్ తెలిపాడు. ఆదివారం రాత్రి కొంగరకలాన్ శ్లోకా ఫంక్షన్ హాలులో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ ఇన్చార్జి క్యామ మల్లేష్ గారి మనవడి జన్మదిన వేడుకలకు హాజరైన కేటీఆర్ కు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి భార్గవ్ ను పరిచయం చేశాడు. సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫైనలియర్ చదువుతున్న భార్గవ్‌ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకున్న కేటీఆర్ అతనితో కరచాలనం చేసి బాగా చదువుకోవాలని సూచించాడు. భవిష్యత్తులో తెలంగాణ ఐటి రంగానికి మరింత మంచిరోజులు వస్తాయని చెప్పాడు. టిఎస్ ఐపాస్ , టిఎస్ బీపాస్ , టీహబ్ , టీవర్క్స్ , ఎస్ఆర్డీపీ , ఎస్ఎన్డీపీ లాంటి అనేక అద్భుతాలను ఆవిష్కరించిన కేటీఆర్ గారికి యూత్ లో ఫ్యాన్ ఫాలోయింగ్ యమ రేంజ్ లో ఉందని భార్గవ్ రామ్ సంతోషంగా చెప్పాడు. కేటీఆర్ మళ్లీ పరిశ్రమలు , ఐటి మంత్రి కావాలని యూత్ , స్టూడెంట్స్ బలంగా కోరుకుంటున్నారని భార్గవ్ కేటీఆర్ తో అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , మాజీ ఎంపిపి కృపేష్ , ఓయు జెఎసి అధ్యక్షుడు మంద సురేష్ , సింగిల్ విండో మాజీ చైర్మన్ చేగూరి భరత్ కుమార్ , ముజాకిర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వరకు కొనసాగిన ఎన్నికల లెక్కింపు



❖ *హోరాహోరి పోరులో విజయం సాధించిన బెలిదె శ్రీనివాసులు*

**దశ సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష పదవి ఎన్నికలు అత్యంత ఉత్కంఠ భరితంగా జరిగాయి. పట్టణ ప్రజలు తీవ్రమైన ఎండను సైతం లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటింగ్ లో పాల్గొన్నారు. 2115 మంది ఓట్లను వేయడం వేయగా, కౌంటింగ్ చాలా ఉత్కంఠ భరితంగా కొనసాగింది. ఫలితాల కోసం ఆర్యవైశ్య నాయకులు, అభిమానులు ఎంతో ఓపిగ్గా ఎదురు చూసారు. ఆదివారం రాత్రి 11:30 వరకు ఓట్ల లెక్కింపు జరిగింది. బెలిదె శ్రీనివాసులు కు 928 ఓట్లు రాగా, కలకోట లక్ష్మయ్య కు 871 ఓట్లు వచ్చాయి. బెలిదె శ్రీనివాసులు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా 57 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆయనకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

03

జ్వాల **దశ**

నిజం.. నిర్భయంగా..

మంగళవారం 02-06-2026

# ఖమ్మం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ఖమ్మం: వైరా | సత్తుపల్లి | పాలేరు | మధిర

భద్రాద్రి కొత్తగూడెం: కొత్తగూడెం | ఇల్లందు | పినపాక | భద్రాచలం | అశ్వరావుపేట



WWW.DASHANEWS.COM


# కోలేటి భవాని శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



**దశ, పినపాక:** పినపాక మండలానికి చెందిన కోలేటి భవాని శంకర్ కుటుంబాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల భవాని శంకర్ సతీమణి విజయలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా, ఆ విషాద ఘటనపై మంత్రి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, విజయలక్ష్మి మృతి బాధాకరమని అన్నారు. కుటుంబానికి ఇది తీరని లోటని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, బంధుమిత్రుల సహకారంతో ఈ విషాదాన్ని అధిగమించాలని సూచించారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కూడా పాల్గొన్నారు. భవాని శంకర్‌ను ఓదార్చిన ఎమ్మెల్యే, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అభిమానులు కలిసి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కోలేటి భవాని శంకర్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వీరాభిమాని కావడంతో, వ్యక్తిగతంగా వచ్చి పరామర్శించడం కుటుంబ సభ్యులకు కొంత ఊరటనిచ్చింది. ఈ సందర్భంగా గ్రామస్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు. విజయలక్ష్మి సేవలను గుర్తు చేసుకుంటూ ఆమె కుటుంబ సభ్యులకు తమ మద్దతు కొనసాగుతుందని తెలిపారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు రామనాథం, పినపాక మండల సర్పంచులు, ఉప సర్పంచులు,స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పాల్గొన్నారు.



## M.B.B.S పూర్తి చేసిన Dr.కళ్యాణినీ సత్కరించిన BRS పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**దశ, మణుగూరు:** మణుగూరు BRS పార్టీ తెలంగాణ భవన్ నందు రేగా విష్ణు మెమోరియల్ పాండేషన్ ద్వారా భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల గ్రామానికి చెందిన M.కళ్యాణి M.B.B.S పూర్తి చేసిన Dr.కల్యాణిని శాలువతో సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి డాక్టర్ అయిన కళ్యాణిని పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అభినందనలు తెలిపారు. భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి మారుమూల ప్రాంతంలో సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ మండల అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, ముఖ్య నాయకులు వట్టం రాంబాబు, యాదగిరి గౌడ్, నూకారపు రమేష్, అక్కి నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మేముసైతం ట్రస్ట్ వితరణ



**దశ, మణుగూరు:** మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామపంచాయతీ సంతోష్ నగర్ ప్రాంతానికి చెందిన చేపల మడుగు వెంకటేశ్వరరావు (60) సంవత్సరాలు వడదెబ్బతో సోమవారం మరణించారు. వీరిది నిరుపేద కుటుంబం అని తెలిసి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.3 వేలు రూపాయలు దహన సంస్కారాల కోసం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ కోశాధికారి రంగా శ్రీనివాసరావు ట్రస్ట్ సభ్యులు P జగన్ మోహన్, చిందుకూరి రామారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు ప్రతి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జరపాలి: రేగా కాంతారావు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని మండల BRS పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఎగరవేయాలని కేంద్ర పార్టీ నిర్ణయించినది. కావున పార్టీ కార్యాలయాల ముందు మండల, పట్టణ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరుచున్నాను.

## విద్యతోనే బంగారు భవిష్యత్తు

❖ *ప్రైవేటు పాఠశాలల అభివృద్ధికి కాంగ్రెస్ సహకారం ఉంటుంది*

❖ *DCC జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న*



**దశ, కొత్తగూడెం:** కొత్తగూడెంలోని బర్లీ ఫీట్ ప్రాంతంలో నూతనంగా ప్రారంభించిన లిటిల్ స్టార్స్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "ఒక తరాన్ని తీర్చిదిద్దేది బడి. పిల్లల కళ్లలో కనిపించే కలలకు రెక్కలు తొడిగేది విద్య. అలాంటి గొప్ప సంకల్పంతో ఈ స్కూల్‌ను స్థాపించిన యాజమాన్యానికి నా అభినందనలు" అని తెలిపారు. పుస్తకాలతో పాటు విలువలు, సంస్కారం, నైతికత నేర్పే బడులు సమాజానికి అవసరం. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంతో పాటు, నాణ్యమైన విద్య అందించే ప్రైవేటు విద్యాసంస్థలను ప్రోత్సహించడం కాంగ్రెస్ పార్టీ విధానం. ఈ స్కూల్ నుంచి డాక్టర్లు, ఇంజనీర్లు, కలెక్టర్లు తయారై మన కొత్తగూడెం పేరు నిలబెట్టాలి" అని ఆకాంక్షించారు. "పిల్లల చదువుకు అడ్డంకి పేదరికం కాకూడదు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందాలన్నదే మా లక్ష్యం. ఈ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ పాఠశాల యాజమాన్యానికి, టీచర్లకు మా పూర్తి సహకారం ఎప్పుడూ ఉంటుంది" అని మేడమ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ, కార్పొరేటర్ రావి రాంబాబు, సింగారి హరిహరన్,దాసరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యనారాయణ సింగ్ (సత్తు భాయ్) స్కూల్ కరస్పాండెంట్ రమేష్,నాగమణి,తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సుప్రీంకోర్టు అనుమతుల కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది

❖ *రాష రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు*

**దశ, అశ్వాపురం:** సీతమ్మసాగర్ ప్రాజెక్టు సంబంధించి సుప్రీంకోర్టు అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం ఆయన అశ్వాపురం మండలంలో గల తుమ్మలసాగర్ ప్రాజెక్టు, మారేళ్లపాడు ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుమ్మలసాగర్ పూర్తి అవుతే 30 టీఎంసీల నీటి సామర్థ్యం అందుబాటులోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాద్ జిల్లా కు సాగునీరు అందుతుంది. సీతారామ ఎత్తిపోతల పథకం ప్రధాన కాలమును ప్రారంభ దశ నుండి శుభ్రపరచి రానున్న వర్షాకాలంలో నీటి ప్రవాహం విడుదలకు కాలువను సిద్ధంగా ఉంచాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, పాల్వంచ సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఇరిగేషన్ శాఖాధికారులు పాల్గొన్నారు.

## VOA ఐకెపి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



❖ *సీపీఐ మడల కార్యదర్శి తోగటి కుమార్*

**దశ, పినపాక:** వివోఏ ఐకెపి కార్మికుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి పినపాక ఐకెపి కార్యాలయం ముందు వివోఏ ఐకెపి కార్మికులు సంయుక్తంగా రిలే దీక్షలు చేస్తున్న వీరిని సిపిఐ నాయకులు సందర్శించి తమ దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తోగోటి కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గడ్డ మనోహరాచారి, పత్తిపాటి నాగేశ్వరావు హాజరై మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఐకెపి వివోఏలుగా గ్రామాలలో ప్రభుత్వ స్కీం లలో పనిచేస్తున్నారని గత ప్రభుత్వం ఇచ్చిన టువంటి జీతాలు సరిపోవడం లేదని ఆందోళన చేసినప్పుడు ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వీరికి కనీస వేతనం 20వేల రూపాయలు పెంచుతామని హామీ ఇచ్చిండని ఇచ్చిన హామీలు అమలు చేయలేని రాష్ట్రవ్యాప్తంగా చేస్తున్న ఆందోళన న్యాయమైనదని కావున వీరికి కనీసం వేతనం చేయాలని వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఇన్సూరెన్స్ కల్పించాలని తదితర డిమాండ్స్ ను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇస్తున్నటువంటి గౌరవ వేతనం ఎటు సరిపోవడం లేదని నిత్యవసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయని ఇల్లు గడిచే పరిస్థితి సామాన్య కుటుంబాలకు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి న్యాయమైన డిమాండ్లు పరిష్కారం కోసం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు సిపిఐ ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పద్మనాభ రాజు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కప్ప వెంకటేశ్వర్లు, మన్యం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసుల హక్కుల కోసం పోరాటం



**దశ, పినపాక:** ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని డిమాండ్ చేస్తూ జూన్ 3న పాకాల కొత్తగూడలో నిర్వహించనున్న "ఆదివాసి పోరు కేక" బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు అలెం కోటి పిలుపునిచ్చారు. సోమవారం మణుగూరులో ఆయన మాట్లాడుతూ ఆదివాసుల హక్కులు, అటవీ భూములు, స్వయం ప్రతిపత్తి పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని ఆదివాసి సంఘాలు, యువత, ప్రజాసంఘాలు పెద్దఎత్తున హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు. సభ విజయవంతానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఉద్యమ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇంటి కల సాకారం: పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**దశ, పినపాక:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పినపాక మండలం, పినపాక గ్రామానికి చెందిన ఈదర రమణ గారు లబ్ధి పొందిన సందర్భంగా కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. పేద మరియు నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా తమ కుటుంబానికి ఎంతో మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన మరియు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి ఒక జీవితకాల స్వప్నమని, ఆ స్వప్నాన్ని నిజం చేసే దిశగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివాస సమస్యలను పరిష్కరించి ప్రతి కుటుంబం సంతోషంగా జీవించేలా చేయడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. లబ్ధిదారురాలు ఈదర రమణ గారు మాట్లాడుతూ, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా నెరవేరబోతుండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ అవకాశానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, తమ కుటుంబానికి ఇది ఒక కొత్త ఆశను, భరోసాను కల్పించిందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ప్రతి పేద కుటుంబం అభివృద్ధి చెందడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జోగ నర్సయ్య స్మారక స్థూపావిష్కరణ

**దశ, గుండాల:** కామ్రేడ్ జోగ నర్సయ్య 5వ వర్ధంతిని పుర్సరించుకొని గుండాల మండల కేంద్రంలో సోమవారం ఆయన స్మారకస్థూపం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పతాక ఆవిష్కరణ మల్లు లక్ష్మి చేటుల మీదుగా జరిగింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతునేని సుదర్శన్ చేతల మీదుగా స్తూప ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేదల కోసం పోరాటాలు చేసిన ఘనత జోగ నర్సయ్యదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ఖమ్మం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, అన్నవరపు కనకయ్య, మండల కార్యదర్శి తోలెం గోపి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పినపాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని బదిలీ



**దశ, పినపాక:** పినపాక ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (FRO)గా విధులు నిర్వహిస్తున్న తేజస్విని బదిలీ అయ్యారు. ఆమెను పినపాక రేంజ్ నుండి చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా నియమిస్తూ అటవీశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తేజస్విని తన సేవాకాలంలో అటవీ సంరక్షణ, అక్రమ కలప రవాణా నియంత్రణ, వన్యప్రాణుల పరిరక్షణ, అటవీ అభివృద్ధి కార్యక్రమాల అమలులో చురుకైన పాత్ర పోషించారు. స్థానిక ప్రజలతో సమన్వయం సాధిస్తూ అటవీ సంపద పరిరక్షణకు కృషి చేసిన అధికారిగా గుర్తింపు పొందారు.